# Government Degree College (M), Srikakulam

## Field Visit Report

| S.No | Name of the Department | Telugu |
|---|---|---|
| 1 | **Date of Visit** | 19.04.2023 |
| 2 | **Place of the visit** | 1. Department of Telugu, Dr.V.S. Krishna Central Library, Andhra Univeristy, Visakhapatnam.<br>2. Telugu Samskrutika niketanam, Kailasagiri, Visakhapatnam. |
| 3 | **Group & Section** | I, II & III B.A., TEP |
| 4 | **Details of accompanying lecturer** | 1. Dr. S. Dilleswara Rao, Lecturer in Telugu<br>2. Sri. P. Narayana Rao, Lecturer in Telugu |
| 5 | **Brief Report** | ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)శ్రీకాకుళం తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం బి.ఏ టి ఈ పి (స్పెషల్ తెలుగు) విద్యార్థులను ఆంధ్ర విశ్వ కళాపరిషత్ లోపల తెలుగు విభాగం మరియు సెంట్రల్ లైబ్రరీని సందర్శించడం జరిగింది. తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావుగారు మరియు ఇతర ఆచార్య బృందం విద్యార్థులకు ఉన్నత విద్య కై అనేక సూచనలు సలహాలు అందించారు. తదనంతరం సెంటర్లో లైబ్రరీ సందర్శించారు. సెంట్రల్ లైబ్రరీ లోపల విభిన్న అంతస్తులో గల వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలను విద్యార్థులు చూశారు సెక్షన్లో గల అనేక వేల పరిశోధన గ్రంథాలను సందర్శించారు సౌత్ గంగ వెబ్సైట్ ద్వారా పరిశోధన గ్రంథాలు ఆన్లైన్ పరిశీలన గురించి అక్కడ బృందం వివరించగా విద్యార్థులు తెలుసుకున్నారు.<br>విశాఖపట్నంలో గల సందర్శనయ్య ప్రదేశాల్లో ఒకటైన కైలాసగిరి మీదనున్న తెలుగు సాంస్కృతిక కేంద్రాన్ని |

| | | |
|---|---|---|
| | | విద్యార్థులు సందర్శించారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన సంస్కృతి, చరిత్ర, సాహిత్య సంబంధమైన అనేక కుడ్య చిత్రాలను, శిల్పాలను, చారిత్రక పురుషుల ప్రతిమలను, ప్రసిద్ధ కట్టడాలను, సుప్రసిద్ధ మత సంబంధమైన నిర్మాణాలను సందర్శించారు. కైలాసగిరి శిఖరంపై గల ప్రకృతి సౌందర్యాన్ని, పార్కులను, కొండమీద గల రోప్ వే నిర్మాణం, మినీ రైల్వే ట్రాక్ శివపార్వతుల విగ్రహాలు తిలకించారు. |
| **6** | **Outcomes of the visit** | విద్యా విజ్ఞాన పర్యటన, క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో ప్రపంచ జ్ఞానం కూడా అలవడుతుంది.<br>ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గల తెలుగు విభాగాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులకు డిగ్రీ అనంతర ఫిజికల్ సంబంధించిన అంశాలు తెలిసి వచ్చాయి.<br>ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గల సెంట్రల్ లైబ్రరీ దర్శించడం ద్వారా అక్కడ గల లక్షలాది పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఉందని తెలిసి రావడంతో పాటు వేలాది మంది విద్యార్థులు విజ్ఞాన సముపార్జన, ఉద్యోగ అవకాశాలు కోసం నిరంతరం పరిశ్రమించిన తీరు తెలిసింది.<br>కైలాసగిరిలోగల తెలుగు సాంస్కృతిక కేంద్ర సందర్శన ద్వారా విద్యార్థులు ఆంధ్రదేశ సాంస్కృతిక, చారిత్రక, సాహిత్య సంబంధమైన ఎన్నో విషయాలను తెలుసుకునున్నారు. |

| | | |
|---|---|---|
| 7 | **Report by the students**<br><br>**i. Name of the student**<br>**ii. Class**<br>**iii. Report** | **B. Hemalatha, III B.A., TEP**<br><br>• క్షేత్ర పర్యటన మాకు ఎంతో ఆనందాన్ని, ఉలాసాన్ని, విజ్ఞానాన్ని కలిగించింది.<br>• విద్యార్థులమంతా బస్సులో కేరింతల కొడుతూ బస్సు ప్రయాణం చేస్తుంటే ఎంతో సంతోషంగా అనిపించింది.<br>• ఈ పర్యటన నా జీవితంలో మొట్టమొదటిసారిగా సముద్రాన్ని చూసిన క్షణంలో ఎంతో ఆనందానికి ఉద్వేగానికి గురయ్యాను.<br>• ఆంధ్ర యూనివర్సిటీలో తెలుగు విభాగం విభాగంలో గల లైబ్రరీ సెమినార్ హాల్ నాకు ఎంతో ఆకర్షణీయంగా కనిపించాయి.<br>• జీవితంలో తొలిసారిగా ఆచార్యులతో మాట్లాడటం సంతోషంగా అనిపించింది. మా గురువుగారు తాను చదువుకున్న ప్రదేశాలను చూపిస్తున్న క్షణంలో నేను కూడా ఉన్నత చదువులు ఇక్కడే చదవాలి అనిపించింది. |
| | **i. Name of the student**<br>**ii. Class**<br>**iii. Report** | **K. Sravani, II B.A., TEP**<br><br>• ప్రశాంతమైన ఆంధ్ర విశ్వవిద్యాలయ వాతావరణం నాకు చాలా బాగా నచ్చింది.<br>• పోటీ పరీక్షల కై వేలాదిమంది అభ్యర్థులు రీడింగ్ రూమ్ లోను లైబ్రరీలోనూ చదవడం నాకు ఆశ్చర్యాన్ని నా మీద నాకు నూతన అభిప్రాయాన్ని ఏర్పరిచాయి.<br>• నాలుగు అంతస్తుల భవనంలో గల పుస్తకభాండగారం నా జీవితంలో తొలిసారిగా చూశాను.<br>• డాక్టర్ వి ఎస్ కృష్ణ లైబ్రరీ కొన్ని లక్షల పుస్తకాలకు నిలయం.<br>• సెంట్రల్ లైబ్రరీలో ప్రతి విభాగానికి సంబంధించి పుస్తకాలను చూస్తుంటే విజ్ఞానమంత అక్కడే నిక్షిప్తమైంది అనిపించింది.<br>• కైలాసగిరి పై గల తెలుగు సాంస్కృతిక కేంద్రం నాకు ఎంతగానో నచ్చింది. |
| | **i. Name of the student**<br>**ii. Class**<br>**iii Report** | **G. Neelayya, III B.A., TEP**<br>• సాహిత్యానికి సంబంధించి సంస్కృతికి సంబంధించి ఎన్నో విషయాలు తెలుగు సంస్కృతిక కేంద్రంలో ఉన్నాయని |

| | | |
|---|---|---|
| | | తెలుసుకున్నాను.<br>• కైలాసగిరి ఎంతో ఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా కనిపించింది.<br>• కైలాసగిరి మీద నుండి చూస్తుంటే విశాల విశాఖపట్నం నా అరిచేతిలో ఉన్నట్టు అనిపించింది.<br>• తేనేటి పార్క్ బీచ్ నాకు ఎంతగానో నచ్చింది. ఆనందంగా కేరింతల కొట్టాను.<br>• మిత్రులందరికీ కలిసి మొట్టమొదటిసారి దూర ప్రాంతాలకు ప్రయాణించడం వారందరితో కలిసి ఆనందాలను పంచుకుంటూ సాగడం జీవితంలో ఒక గొప్ప అనుభూతి.<br>• విశాఖపట్నంలో గల బీచ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, పట్టణం చుట్టూ ఉన్న కొండలు ఎంతో ఆకర్షణీయంగా, రమణీయంగా ఉన్నాయి. |

**PHOTO GALLERY**


BALAJI TRAVELS
విజ్ఞాన పర్యటన
- తెలుగు విభాగం
AP 30 TA 5985




తెలుగు విభాగం
DEPARTMENT OF TELUGU
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)
శ్రీకాకుళం
విద్యా విజ్ఞాన పర్యటన


విద్యా విజ్ఞాన పర్యటన


నవయుగ వైతాళికుడు శ్రీ కందుకూరి వీరేశలింగం గారి
జయంతి వేడుకలు
ఏప్రిల్ 16


DR. V.S. KRISHNA LIBRARY







